

మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలి


నవతెలంగాణ-చేర్యాల

భారత కీర్తి ప్రతిష్టలను పెంచి, ప్రపంచ స్థాయిలో ఎన్నో పతకాలు సాధించిన మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి కళావతి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. మనువాద ధర్మాన్ని పాటిస్తున్న మోదీ, బీజేపీ పరిపాలించే రాష్ట్రాలలో మహిళలకు కనీస హక్కులు లేవన్నారు. పసి పిల్లలను వదలకుండా అత్యాచారాలు, హత్యలు చేస్తున్నారని, అందులో భాగంగానే భారత కుస్తీ పోటీల్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన రెజ్లర్ల కు బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ శారీరకంగా, మానసికంగా లొంగదీసుకోని కాదన్న వారిని వేధించడం మొదలు పెట్టిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చినా పట్టించుకోక పోవడం, పైగా ఎంపిని కాపాడే ప్రయత్నం చేయడం మనువాద పోకడ తప్ప మరొకటి కాదన్నారు.

మొదట్లో తప్పు చేయలేదని కోర్టు జోక్యం చేసుకున్న తర్వాత ప్లేట్ ఫిరాయించడం జరిగిందన్నారు. నెలల తరబడి ఢిల్లీ నగరంలో దీక్షలు చేస్తున్న మహిళ రేజ్లర్లను బెదిరించడం, బ్లాక్ మెయిల్ చేయడం దుర్మార్గమన్నారు. రోజుకోక మాట పూటకొక మాట మాట్లాడుతూ తప్పించుకొని తిరుగుతున్న బీజేపీ ఎంపీని తక్షణమే అరెస్ట్ చేయాలని, మహిళ రేజ్లర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ, రాజవ్వ, మల్లవ్వ, కనకవ్వ, సత్తవ్వ తదితరులు పాల్గొన్నారు.

1

నవతెలంగాణ



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం 9 జూన్ 2023

దశాబ్ది జోష్

- అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రచారం
- 2014కు ముందు.. నేడు తేడా చూపే ప్రయత్నం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం
- ఓటర్లను పదిలం చేసుకునేలా..
- 21 రోజుల్లో వివిధ వర్గాలతో మమేకం
- కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తున్న మంత్రి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎక్కడ చూసినా దశాబ్ది ఉత్సవాల జోష్ కనిపిస్తోంది. 22 రోజుల పాటు రాష్ట్ర అవతరణ దినోత్సవం పేరిట జరుపుతున్న వేడుకలు పండుగ వాతావరణాన్ని సంతరించుకుంటున్నాయి. రోజుకో ప్రత్యేక కార్యక్రమంతో ప్రజల్ని కలుస్తున్నారు. తొమ్మిదేళ్లల్లో సాధించిన అభివృద్ధి పనులు.. సంక్షేమ పథకాల్ని ప్రచారం చేసేలా కార్యక్రమాల్ని రూపొందించారు. ఉమ్మడి మెదక్ జిల్లా 2014కు ముందు ఎలా ఉంది... ప్రస్తుతం కనిపిస్తున్న అభివృద్ధి ఏమిటి అనే విషయాన్ని ప్రజలకు అర్థం చేయించే ప్రయత్నం జరుగుతోంది. రైతులు, వృత్తిదారులు, గిరిజనులు, దళితులు, మహిళలు, ఉద్యోగులు, యువజనులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల ప్రజల్ని ప్రభావితం చేసేలా మంత్రి హరీశ్‌రావు పర్యటిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఓటర్లను పదిలం చేసుకునేలా దశాబ్ది ఉత్సవాలు సాగుతున్నాయనడంలో అతిశయోక్తిలేదు. కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూ మంత్రి హరీశ్‌రావు, ఎంపీ, ఎమ్మెల్యేల ప్రసంగాలు కొనసాగుతున్నాయి.

21 రోజులూ ప్రత్యేకమే

ఈ నెల 2 నుంచి 22 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలు ప్రభుత్వపరమైన కార్యక్రమమే అయినా అధికార పార్టీ అందిపుచ్చుకుంటోందనే చర్చ ఉంది. 21 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. ఇప్పటికే ఏడు రోజులు పూర్తయ్యాయి. ప్రతి కార్యక్రమాన్ని జనంలోకి తీసుకెళ్లేలా జరుపుతున్నారు. 2న దశాబ్ది ఉత్సవాల్ని మూడు జిల్లాల్లో మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు. ప్రారంభ వేడుకలు అంబరానంటేలా చేశారు. 3న వ్యవసాయ దినోత్సవాన్ని రైతులతో జరిపారు. మండల, పెద్ద గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని జరిపి రైతు బంధు, రైతు భీమా, ధాన్యం కొనుగోళ్లు, రుణమాఫీ వంటి అంశాలను రైతుల్లో చర్చకు పెట్టి వ్యవసాయం పండగ చేశామని చెప్పారు. ఎండ్లబండ్లు, ట్రాక్టర్లతో కదిలించి కేసీఆర్ పట్ల రైతులకున్న సానుకూల దృష్టి మళ్లకుండా జాగ్రత పడ్డారు. 4న శాంతిభద్రతలు భేష్‌గా ఉన్నాయనిపించేలా పోలీస్ శాఖ వివిధ కార్యక్రమాలు జరిపింది. 5న విద్యుత్ సంస్కరణల పేరిట రైతులకు ఉచిత విద్యుత్, నాయీబ్రాహ్మణ, రజకులకు ఉచిత కరెంట్, కోతల్లేని నిరంతర విద్యుత్ సరఫరా విషయాల్ని ప్రచారం చేయగలిగారు. 6న పారిశ్రామిక ప్రగతిని వివరిస్తూ పటాన్‌చెరు, తూప్రాన్, గజ్వేల్ ప్రాంతాల్లో కార్మిక వర్గం, కంపెనీ యజమానుల్ని ఆకర్షించే ప్రయత్నం జరిగింది. 7న సాగునీటి దినోత్సవంలో మంత్రి హరీశ్‌రావు మునిపల్లిలో సంగమేశ్వర లిఫ్టు పనులకు భూమిపూజ చేశారు. రంగనాయకసాగర్ అధికారులతో సమీక్షించారు. గోదావరి జలాల్ని మళ్లించి బీడు భూముల్ని పారిస్తున్న సంగతుల్ని బాగా ప్రచారం చేసుకోగలిగారు. 8న ఊరూరా చెర్వుల పండగ జరిపారు. మిషన్ కాకతీయతో మండుటెండల్లో చెర్వులు మత్తడి పోస్తున్న జల దృశ్య మాలికల్ని రాజకీయంగా తమకు అనుకూలంగా మల్చుకోగలిరానే చెప్పాలి. 9న నిర్వహించే సంక్షేమ సంబరాల్లో బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల కు లక్ష ఆర్థిక సహాయం అందించే పథకాన్ని మంత్రి హరీశ్‌రావు ప్రారంభించడం ద్వారా వృత్తిదారుల్ని మచ్చిక చేసుకునే అవకాశమేర్ప ర్చుకున్నారు. ఇలా మిగతా 13 రోజులు ఇదే జోష్‌ని కనబర్చడం ద్వారా ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లో ఇమిడమించడంతో పాటు రాజకీయంగా బీఆర్ఎస్ పట్ల మరింత ఆకర్షితుల్ని చేసుకునేలా కార్యక్రమాల్ని చేపట్టడంతో మంత్రి హరీశ్‌రావు ప్రణాళికలు ఫలిస్తున్నాయి.

2014కు పూర్వం.. నేటి పరిస్థితి

సుదీర్ఘ కాలం రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్‌ను టార్గెట్ చేసే దిశగా బీఆర్ఎస్ నేతలు అడుగులేస్తున్నారు. 2014కు పూర్వం సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ ఎలా ఉండేవి ప్రస్తుతం మూడు జిల్లాలు ఎలా అభివృద్ధి చెందాయనే విషయాన్ని ప్రజలకు విడమర్చి చెబుతున్నారు. బీఆర్ఎస్ సాధించిన పారిశ్రామిక ప్రగతి వల్ల ఉపాధి అవకాశాలు పెరిగాయి. ఈ విషయాన్ని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, కార్మికుల్లో ప్రత్యేక ముద్ర పడేలా చూశారు. కాళేశ్వరం లిఫ్టు, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్లు, సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్టుల వంటి సాగునీటి ప్రగతి కాంగ్రెస్ వల్ల అయ్యేదా అని మంత్రి ప్రశ్నించడం ద్వారా కాంగ్రెస్ సానుభూతిదారుల్ని డైలమాలో పడేసేలా చేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ ఉంది. కర్ణాటక ఫలితాల తర్వాత కాంగ్రెస్‌కు కాస్త పట్టు వచ్చినట్టైంది. ప్రజలు కాంగ్రెస్ వైపు మళ్లకుండా ఆ పార్టీ అరవయేళ్ల అవినీతి పాలనను ప్రస్తావిస్తున్నారు.



అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ జహీరాబాద్

రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం నిశ్చయంతో కృషి చేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఆరెకటిక సంఘం నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న పద్మశాలి భవన పనులను పరిశీలించారు. జహీరాబాద్ పట్టణంలోని హెూతికేలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు ఆదేశించారు. ఆగస్ట్ 15వ తేదీలోగా పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని ఆదేశించారు. గతంలో జహీరాబాద్ లో టాంకర్లతో తాగు నీరు ఇచ్చేవారని, సీఎం కేసిఆర్ ఆలోచనతో ఇంటి ఇంటికి నల్లా పెట్టి తాగు నీరు ఇస్తున్నామన్నారు. గౌడ ఆత్మ భవన నిర్మాణానికి 10 గుంటల స్థలం రూ.25 లక్షలు మంత్రి మంజూరు చేశారు. జంగమ సమాజం భవన నిర్మాణానికి 10 గుంటల స్థలాన్ని కేటాయించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించి మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. జహీరాబాద్‌లో ఐసీయూ



డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసి వైద్య సేవలను మెరుగుపరిచినట్లు తెలిపారు. 50 పడకల ఎం సి హెచ్ హాస్పిటల్ నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ నెల14 నుండి గర్భిణీ లకు ఆరోగ్యంగా, బలంగా ఉండటం కోసం కేసిఆర్ న్యూట్రీషన్ల కిట్ పంపిణీ చేస్తామన్నారు. 6 లక్షల మందికి ఏడాదికి రెండు సార్లు కేసిఆర్ న్యూట్రీషన్ల కిట్ ఇవ్వబోతున్నామన్నారు. జహీర్‌బాద్ పట్టణంలో త్వరలోనే 700 డబుల్ బెడ్ రూం ఇండ్లు పూర్తి చేసి లబ్దిదారులకు పంపిణీ చేస్తామన్నారు. సొంత జాగా ఉన్నవారికి ఇండ్ల నిర్మాణం కోసం రూ.మూడు లక్షలు మీ ఖాతాలో వేయబోతున్నామన్నారు. ఇండ్లు పాక్షికంగా కూలితే వారికి కూడా ఈ పథకం వర్తించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కర్ణాటకలో మూడు రోజులకు ఒకసారి తాగు నీరు ఇస్తున్నారని, కాంగ్రెస్ పాలిస్తున్న కర్ణాటకలో 600 పింఛన్ ఇస్తున్నారని, రూ.2 వేల పింఛన్లు యెందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏం లేదన్నారు. జహీరాబాద్‌లో గీతారెడ్డి హయాంలో ఎన్ని సమస్యలు ఉండేవి... వాటన్నింటినీ ఎలా పరిష్కరించామో ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. కర్ణాటకలో 24 గంటల కరెంట్ యెందుకు ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల మీద ప్రేమతో అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకువచ్చామన్నారు. ఇకముందు కూడా ఈ పథకాలన్నీ కొనసాగించేందుకు మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలను తీసుకువచ్చేందుకు మీరందరూ కేసీఆర్‌ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ బి బి పాటిల్, ఎం ఎల్ ఏ మాణిక్ రావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరే విధంగా ఆపదలో ఉన్న వారికి ఆదుకునేందుకు పార్టీలకతీతంగా పథకాలను రూపొందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకాలను ఎందుకు ప్రవేశపెట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. సమావేశంలో తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్. జిల్లా కలెక్టర్ శరత్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్. మైనారిటీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్, మాజీ చైర్మన్లు మహంకాళి శుభాష్ గుప్తా, అల్లాడి నర్సింలు, మురళీకృష్ణ గౌడ్, మహమ్మద్ తంజీం, లావణ్య చందు, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, బాబి, భాసేత్, వైద్యనాథ్, యాకూబ్, నామ రవి కిరణ్, బిజి సందీప్ ,జాంగిర్, అబ్దుల్లా, మోతిరాం, రాములు నేత, దిశెట్టి పాటిల్, షేక్ ఫరీద్, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి తరులు పాల్గొన్నారు.

పంట కాలాన్ని నెల ముందుకు తెద్దాం

- **రైతులతో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీశ్‌రావు టెలీ కాన్ఫరెన్స్**

నవతెలంగాణ-నంగునూరు

'వానాకాలం, యాసంగి పంట కోసే సమయంలో అకాల వర్షం, వడగళ్ల వాన వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్నది. దీన్ని నుంచి రక్షించుకోవడానికి వరిపంట సాగు కాలాన్ని ఒక నెల ముందు తీసుకొస్తే అకాల వర్షం, వడగళ్ల వానలతో నష్టం జరగకుండా ఉంటుంది. ఇందుకుగాను మృగశిరలోనే రైతులంతా వరినారు పోసుకుందాం. వానాకాలం పంట ఒక నెల ముందుకు జరిపితే యాసంగి పంట నెల ముందుకు జరుగుతుంది. జూలై నెల 15లోపు వరినాట్లు వేసుకున్నట్లయితే అక్టోబర్ నెల చివరి కల్లా వరి కోతలు పూర్తవుతాయి. దీంతో రైతులు వడగండ్ల వర్షాలు, అకాల వానల బారి నుండి తప్పించుకోవచ్చు. పంట కాలాన్ని నెల ముందుకు తేవాలి' అని నేరుగా రైతులకు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీశ్ రావు దిశానిర్దేశం చేశారు. గురువారం సాయంత్రం సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని నంగునూరు, చిన్నకోడూర్ మండలంలోని దాదాపు 20 వేల మంది రైతులు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో మంత్రి హరీశ్ రావు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ, నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పంట కాలాన్ని ముందుకు సాగిస్తున్న రైతులు అవలంబిస్తున్న తీరుతెన్నులను చిన్నకోడూర్, నంగునూరు మండల రైతులకు వివరించారు. సీఎం కేసీఆర్ తన వ్యవసాయ పొలంలో వెదజల్లే పద్ధతి ద్వారా పంటలు సాగు చేస్తున్నారని, దీంతో కాలం, డబ్బు ఆదా, అనుకున్న సత్ఫలితాలు రైతులు సాధించొచ్చునని అవగాహన కల్పించారు. వెద సాగు చేయడం ద్వారా కూడా వరి పంట సాగును 15 రోజులు ముందుకు తీసుకు పోవచ్చునని, కూలీల కొరతను కూడా తగ్గించుకోవచ్చునని తెలిపారు. భూమి తగలబెట్టొద్దని రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వరి పంట కోసిన తర్వాత (కొయ్యగలను) అవశేషాలను తగల బెట్టడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు భూమిలో భూసారాన్ని పెంచి పంటకు లాభం చేకూర్చే వాన పాములు చనిపోయే అవకాశాలు ఉంటాయని, వరి అవశేషాలను (కొయ్యకాళ్లను) కాల్చడం వల్ల భూమికి లబ్ధి చేకూర్చే సేంద్రియ కర్బణం తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు.



కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని పిలుపునిచ్చారు. భూసారాన్ని పెంచే పచ్చిరొట్టె పైరులైన జనుము జీలుగ ప్రభుత్వం 65 శాతం సబ్సిడీపై ఆగ్రో రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని అంది పుచ్చుకోవాలని మంత్రి కోరారు.ఆయిల్ ఫామ్ పంట సాగు సిద్దిపేట ప్రాంతీయులకు వరమని, ఆయిల్ ఫామ్ కు చీడ, పీడ బాధ లేదని అవగాహన కల్పించారు. సబ్సిడీపై డ్రిప్, మొక్కలు అందిస్తున్నట్లు, రంగనాయక సాగర్ వద్ద ఆయిల్ ఫామ్ నర్సరీ, నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుపై మొగ్గు చూపాలని ఆయిల్ పంటలను సాగు చేసి యేటా ఎకరాకు లక్ష రూపాయల లాభాలను పొందే అవకాశం ఉందని తెలియజేశారు.నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నకిలీ విత్తనాలు, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఎప్పుడూ ఒకేరకమైన పంటలు వేస్తూ ఉంటే దిగుబడులు తగ్గుతూ ఉంటాయి. చాలామంది రైతులు ఎప్పుడూ ఒకేరకమై పంటలను పండిస్తూ సరైన దిగుబడులు రాక ఆర్థికంగా చితికిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. ఏటేటా పంట మార్పిడి చేస్తే నాణ్యమైన ఉత్పత్తులు వచ్చి దిగుబడులు రెట్టింపయ్యే వీలుంటుందని మంత్రి హరీశ్ రావు రైతులకు మార్గ నిర్దేశం చేశారు.పంట మార్పిడిలో నేల ఉపరితలాన్ని పూర్తిగా కప్పే పంటలను ఎంపిక చేసుకోవాలని, ఇందులో శనగ, బబ్బెర, మినుము, ఉలువలు, పెసర పంటలను వేయడం వల్ల నేలను పూర్తిగా కప్పి ఉంచుతాయని, దీని వల్ల కలుపు మొక్కలను నివారించవచ్చునని సూచించారు. పత్తి పైరు సాగు చేసిన నేలలో మినుము, పెసర వంటి పంటలతో మార్పు చేయడం వల్ల తెల్లదోమ ఉధృతి తగ్గించవచ్చునని, వేరుశనగ తర్వాత జొన్న, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు వంటి ఆరుతడి పంటలను పండించాలని రైతులను కోరారు.

దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల అరెస్ట్

నవ తెలంగాణ మిరు దొడ్డి

కూడవెల్లి గ్రామంలోని రామలిం గేశ్వర స్వామి టెంపుల్‌లో గతంలో రెండుసార్లు దొంగతనానికి పాల్పడి... వారం రోజుల క్రితం కూడా టెంపు ల్‌లోని హుండీని ఎత్తుకెళ్లి పగలగొట్టి అందులో ఉన్న డబ్బులను దొంగిలిం చిన సంగతి తెలిసిందే. ఈ విషయం లో గుడి పంతులు సాకేత్ శర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఆధారంగా నేరస్తులను గుర్తించి దొంగలను గురువారం ఉదయం అరెస్టు చేశారు. రావులరాజు, కంపే మల్లేశం చల్మెడ గ్రామం నిజాంపేట మండలం మెదక్ జిల్లాకు చెందినవారుగా గుర్తించారు. రాజు గతంలో అనేక దొంగతనాలకు పాల్పడ్డాడు. జైలుకు కూడా వెళ్లాడు. నవంబర్ నెలలో జైలు నుండి రిలీజ్ అయి వచ్చిన తర్వాత మరల దొంగతనాలకు పాల్పడటం... అదే గ్రామానికి చెందిన కంపే మల్లేశంతో కలిసి దొంగతనాలు చేశారు. అక్బర్పేట్ భూంపల్లి ఎస్ఐ గంగరాజు, సిబ్బంది సాయి కృష్ణ, రాజిరెడ్డిలు కలిసి దొంగలను పట్టుకున్నారు. దొంగలు రామయంపేట్, మెదక్, భూంపల్లి మండల పరిసర ప్రాంతాలలో పలు దొంగతనాలకు పాల్పడ్డారు. వారి వద్ద నుండి టీవీఎస్ ఎక్సెల్ బైక్, కూడవేల్లి టెంపుల్ హుండీ, రూ.3 వేలు, దొంగతనాలకు ఉపయోగించిన రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. నేరస్తులను మొత్తం 7 కేసులలో అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. ఎస్ఐ భూంపల్లి గంగారజు, క్రైమ్ కానిస్టేబుల్స్ సాయికృష్ణ, రాజిరెడ్డిలను ఈఐ అభినందించినారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతమైన విద్య

నవ తెలంగాణ - దౌల్తాబాద్



మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథురాలుగా మండల విద్యాధికారి బండి నరసవ్వ హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడి అమ్మ ఒడి ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం ప్రతి విద్యార్థికి ప్రతి నిరుపేద విద్యార్థికి అందాలన్నారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మెరుగయ్యాయని తెలిపారు. మన ఊరు మనబడి కింద పాఠశాల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్నారని తెలిపారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఉపాధ్యాయులు సంతోష్ భాను సి ఆ ర్పి రాజు అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

మృగశిర కార్తెకు చేపల పులుసు ఎంతో శ్రేష్టం

నవతెలంగాణ వెల్దుర్తి



రోహిణి కార్తె సమాప్తి చెంది మృగశిర కార్తె ప్రారంభమైంది. ఆకాశం మేఘావృతమవుతోంది. వర్షాకాలంలో వానలకు తడిసి.. చలికి వనికి సర్ది జ్వరంతో పాటు ఇతర వ్యాధులు వస్తాయి. వీటి నివారణకు ముందస్తుగా మృగశిర కార్తెనాడు చేపల పులుసు తింటే ఎంతో శ్రేష్టమని అంటారు. దీన్ని ఆసరాగా చేసుకొని మత్స్యకారులు గురువారం మృగశిర కార్తె రోజు చేపల రేటు రెండింతలు పెంచి విక్రయించారు. నల్ల చేపలకు రూ.600, తెల్ల చేపలకు రూ.300 చొప్పున విక్రయించి వినియోగదారుల నడ్డి విరిచారు. తప్పకుండా తినాలన్న ఆకాంక్షతో ధర ఎంతైనా కొనుగోలు చేశారు. ప్రభుత్వం మత్స్యకారులకు ప్రతి ఏటా వంద శాతం సబ్సిడీపై చేపపిల్లలను అందజేసినా చేపల రేటు మాత్రం తగ్గించేది లేదని మొండికేస్తున్నారు.

తానేదారిపల్లి గ్రామంలో ఫీవర్ సర్వే

నవతెలంగాణ ములుగు

మండల పరిధిలోని తానేదేరుపల్లి గ్రామంలో మండల వైద్యాధికారిని డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో 54 ఓపీలు నిర్వహించారు. 8 టెస్టులు చేశామని, జ్వరం కేసులు లేవని ఆమె తెలిపారు. గ్రామంలో డెంగ్యూ మలేరియా రాకుండా తీసుకోవలసిన నివారణ పద్ధతుల గురించి ఇంటింటికి వెళ్లి అవగాహన నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మీనా వైద్య బృందం పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాలో పనిచేయడం సంతోషకరం

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ - చిన్నకోడూరు

రైతుల జీవితంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గొప్ప మార్పునకు శ్రీకారం చుట్టిందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. 2014లో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అప్పటి నీళ్ల మంత్రిగా హరీశ్ రావు అలుపెరుగకుండా కష్టపడ్డారన్నారు. అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ హెూదాలో తానూ మంత్రి హరీశ్ రావు దేవాదుల గురించి గంటల కొద్ది సమీక్షలు పెట్టి అధికార యంత్రాంగంతో పాటు క్షేత్రస్థాయి సిబ్బందితో పనులు వేగవంతం చేశారని తెలిపారు. నాటి నీళ్ల మంత్రి హెూదాలో ఆయన పనితనం 2015లోనే దగ్గరగా ఉండి ప్రత్యక్షంగా చూశానని చెప్పారు. ఇప్పుడు మళ్లీ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లాలో పనిచేయడం సంతోషంగా ఉన్నదని వెల్లడించారు. మంత్రి హరీశ్ రావు చిత్తశుద్ధిని చూసి నేను ఎంతో నేర్చుకున్నానని, ఆయన వర్కింగ్ స్టైల్ తీరు వైరటీగా ఉంటుందని తెలిపారు.

అందరూ క్షేమంగా ఉండాలి

నవతెలంగాణ రాయపోల్

స్వరాష్ట్రంలోనే మన గుళ్లకు, దేవుళ్ళకు, ఆదరణ లభిస్తుందని మెదక్ పార్లమెంటు సభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, బోనాల పండగ మహెూత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతల దయతో తెలంగాణ ప్రజలు చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కొమురెల్లి మల్లన్న పేరుమీద మల్లన్న సాగర్ ప్రాజెక్టు, కొండపోచమ్మ దేవాలయం పేరు మీద కొండపోచమ్మ ప్రాజెక్టులను సీఎం కేసీఆర్ నిర్మించడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన పంచాయతీ రాజ్ చట్టం తీసుకువొచ్చిన సీఎం కేసీఆర్ వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి వాటి బలోపేతం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. అభివృద్ధికి ఆదర్శమని గుజరాత్ రాష్ట్రాన్ని తప్పుడు ప్రచారం చేసే నాయకులకు బుద్ధి చెప్పే విధంగా నిజమైన అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో చేయడం జరుగుతుందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎండాకాలంలో కూడా చెరువులు నిండు కుండలా జలకళను సంతరించుకున్నాయని తెలిపారు. అనంతరం కొత్తపల్లి గ్రామానికి చెందిన



బీఆర్ఎస్ కార్యకర్త మన్నె కుమార్ సోదరి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎల్కల్, సర్పంచ్ శ్యామల కుమార్, బేగం పేట సర్పంచ్ ప్రవీణ్, ఎంపీటీసీ వెంకటయ్య,పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, బేగంపేట మాజీ సర్పంచ్ లచ్చయ్య, యువజన విభాగం మండల అధ్యక్షులు స్వామి, నాయకులు ఇప్ప దయాకర్ కల్లూరు శ్రీనివాస్ ఆంజనేయులు,మల్లేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.









ఊరూరా చెరువుల పండుగ

నవ తెలంగాణ కంది

ఊరూరా చెరువుల అభివృద్ధి చేసిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని కంది, సిమ్నా పూర్ గ్రామా శివారులో ఉన్న చెరువులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యమంలో తెలంగాణ రాష్ట్ర సిఎస్ శాంతా కుమారి, జిల్లా కలెక్టర్ మాట్లాడారు. తెలంగాణ హ్యాండ్లుమ చైర్మన్ చింత ప్రభాకర్,జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా ఎస్పీ రమణ కుమార్, డి అర్ ఓ నగేశ్,జెడ్ పీ చైర్ పర్సన్ మంజుశ్రీ రెడ్డి , బి అర్ ఎస్ నాయకులు కొండల్ రెడ్డి, బుచ్చి రెడ్డి, సరళ పుల్లారెడ్డి, మధుసుధన్ రెడ్డి, విమలవీరేశం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్: సాగునీటి సంబరం లో భాగంగా గజ్వేల్ మండలంలో అమ్మదిపూర్, బయ్యారం, సింగాటం, కొల్లూరు, దిలాల్పూర్, కోమటి బండ, గిరిపల్లి, శ్రీగిరి పల్లి, అనంతరావుపల్లి, పిడిచెడు, దాచారం తదితర గ్రామాల్లో బోనాలు, పీర్ల, బతుకమ్మల ఊరేగింపు జోరుగా జరిగింది. చెరువు కట్టలపై గ్రామ దేవతలకు మంగళ హారతులు ఏర్పాటు చేశారు. ఊరంతా ఒక తాటి పైకి వచ్చి సాగునీటి సంబరం దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అమ్మదిపూర్లో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ నాయకత్వంలో ఊరంతా కలిసి వచ్చి చెరువు కట్ట పై సంబరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నవ్య శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనంద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, రైతు సమితి అధ్యక్షులు రాజిరెడ్డి పాల్గొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పాండవుల చెరువు కట్టపై సాగునీటి సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాపరెడ్డి, నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు రజిత గౌడ్, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, చందన రవి, భాగ్య దుర్గాప్రసాద్, లక్ష్మి కిషన్ రెడ్డి, అర్చన శివకుమార్, సహన సమీర్, కూరాకుల శ్రీనివాస్, బొగ్గుల చందు, గోపాల్ రెడ్డి, రహీం, మామిడి విద్యా రాణి శ్రీధర్, గుంటుక శిరీష రాజు, మరికంటి వరలక్ష్మి,, ఉప్పల మెట్టయ్య అల్వాల బాలేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఊరూరా చెరువుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయలలో బోనాలు, బతుకమ్మలను ఊరేగించారు. పంచాయతీలు, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోని చెరువుల వద్ద పండుగ జరుపుకున్నారు. గ్రామాల నుండి చెరువు వరకు డప్పులు, బోనాలు, బతుకమ్మలు, మత్స్యకారుల వలలతో ఊరేగించారు. కట్టమైసమ్మ, చెరువులో పూజలు చేశారు.

నవతెలంగాణ దుబ్బాక ,దుబ్బాక రూరల్: సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే దుబ్బాక నియోజకవర్గంలోని ప్రతి పల్లె చెరువులకు కాల్వల ద్వారా నీరు అందుతున్నాయని, తద్వారా చెరువుల్లో జలకళ ఉట్టిపడుతుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం చిట్టాపూర్, పోతారం, కమ్మర్పల్లిలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనితా భూంరెడ్డి ఆధ్వర్యంలో చెరువుల పండగ నిర్వహిం చారు. ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, సర్పచులు పర్స నర్సయ్య, రాజయ్య ,జనార్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు రాం రెడ్డి పాల్గొన్నారు.

నవ తెలంగాణ - న్యా ల్ కల్: మండలంలోని గంగావార్, డప్పూర్, చెనిగేపల్లి, హద్నూర్, ఇరిగేషన్ అధికారుల ఆధ్వర్యంలో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. అధికారులు స్పెషల్ ఆఫీసర్ రాఘవరావు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్, సీఐ నోముల వెంకటేష్, స్థానిక ఎస్సై వినయ్ కుమార్, ఇరిగేషన్ డిఈ జనార్ధన్ రావు, మునిరోద్దీన్, వెంకట్ రెడ్డి, ఏవో లావణ్య, సన్నిత్ రెడ్డి, వివేక్, సర్పంచులు ప్రజాప్రతినిధులు రవి కుమార్, వీరమని రాజ్ కుమార్, ప్రవీణ్, జయశ్రీ నిరంజన్ రెడ్డి, పీటర్, మహి పాల్, కుతుబుద్దిన్ , రాజ్ కుమార్ , గోపాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - పటాన్ చెరు: ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చెరువులన్నీ జలకళ సంతరించుకున్నాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా.. ఏడవ రోజైన గురువారం పటాన్ చెరు మండల పరిధిలోని ముత్తంగి చెరువు కట్టపై నిర్వహించిన ఊరురా చెరువుల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మునిపల్లి : మండలంలోని పెద్దగోపులారం బుగ్గరామన్న చెరువు గట్టుపై స్థానిక మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఎంపీపీ గౌడిగామ శైలజ శివశంకర్, జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్, తహసీల్దార్? శివకుమార్, ఎంపీడీఓ హరినందన్‌రావు, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నవీత, ఎంపీఓఅంజనీదేవి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశికుమార్, మండల యూత్ అధ్యక్షుడు ఆనంద్, సర్పంచ్ కీర్తికుమారి పాల్గొన్నారు.


నవతెలంగాణ జోగిపేట: అందోల్ పెద్ద చెరువులో చెరువుల పండగ కార్యక్రమంలో ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గంగా హారతి ఇచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బతుకమ్మ, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు.











మల్లన్న దేవాలయం నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గంలో పరమత సహనాన్ని పెంపొందిస్తూ అన్ని ప్రార్థన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామంలో నూతనంగా నిర్మించి తలపెట్టిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నిర్మాణ పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గురువారం భూమిపేజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు నూతన దేవాలయాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దశరథ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,గ్రామ సర్పంచ్ పెంటయ్య, సీఐ వినాయక రెడ్డి, ఎంపీటీసీ రామచందర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్, ప్రభాకర్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చెరువుల పండుగ ఉత్సవాలు



నవతెలంగాణ-పుల్కల్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా గురువారం ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో బోనాలు, బతుకమ్మలను ఊరేగించారు. గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ గ్రామ సమీపంలో ఉన్న చెరువుల వద్దకు చేరుకొని అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం బతుకమ్మలను ఊర చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అన్ని గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారన్నారు రాబోయే రోజుల్లో రైతన్నలు పచ్చని పంటలతో కలకలలాడ లన్నారు ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు మత్తళ్ల దుంకి రైతు కళ్ళలో ఆనందం చూడాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు రైతులను అన్ని విధాల ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు ఈ కార్యక్రమంలో పుల్కల్ ఎంపీడీవో మధులత వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు వలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- బీజేపీ సంగారెడ్డి ఇంచార్జ్ రాజేశ్వరరావు దేశ్ పాండే



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని గంజి మార్కెట్ యార్డులో ఉల్లి రైతులకు మద్దతుగా బీజేపీ సంగారెడ్డి ఇన్చార్జ్ రాజేశ్వరరావు దేశ్పాండే రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో రైతులను, ప్రజలను, పట్టించుకోకుండా ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఉల్లిగడ్డకు మద్దతు ధర కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఉల్లిగడ్డను ప్రభుత్వం రూ.2 వేల మద్దతు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో వెంకట నరసింహారెడ్డి, ఓడెల మాణిక్ రావు,మందుల నాగరాజు,విజయ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,బిక్షపతి, రాకేష్ గౌడ్,తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

చలో తుప్రాన్‌కు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు



నవతెలంగాణ-జహీరాబాద్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధకై సాధనకై ఉమ్మడి మెదక్ జిల్లా సదస్సుకు జహీరాబాద్ నుండి తూప్రాన్‌కు ఎమ్మార్పియస్, ఎమ్మెస్పీ నాయకులు గురువారం తరలివెళ్లారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరైన కార్యక్రమంలో అబ్రహం మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా కొ-కన్వీనర్, జైరాజ్ మాదిగ ఎమ్మెస్పీ జహీరాబాద్ కన్వీనర్,ఎమ్మార్పియస్ నాయకులు అలిగే రాజు, ఉల్లాస్, నర్సింములు, రవి. చిన్న, అశోక్, బిక్షపతి, శ్రీనివాస్ బబ్లూ, సుకుమార్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలో చేర్పించాలని స్పెషల్ డ్రైవ్



నవతెలంగాణ-న్యాల్‌కల్

ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యాబోధన, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని రేజింతల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సఫియా సుల్తానా అన్నారు. రేజింతల్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు రేజింతల్‌లో బడిబాట కార్యక్రమాన్ని విద్యార్థులకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హెచ్ఎం గ్రామంలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు ఒత్తిడి లేని ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ఉందని రేజింతల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సఫియా సుల్తానా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో, ఎస్ఎంసి చైర్మన్ కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బడి బయట ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని అడ్మిషన్లు చేసుకోవాలని గ్రామంలో తల్లిదండ్రులకు సూచించారు.

ఘనంగా చెరువులకు పూజలు



నవతెలంగాణ - గుమ్మడిదల

దేశానికి మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులు కుంటలు విప్లవాత్మక మార్పులు చెందాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలంలోని ఊరురా చెరువుల పండుగ ఘనంగా నిర్వహించారు. మృగశిర కార్తె సందర్భంగా గ్రామాలలో చేపల పండుగ సందర్భంగా చెరువు కట్టలపై సహపక్తింతి భోజనాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజైనా గురువారం మండల కేంద్రమైన గుమ్మడిదల ఎర్ర చెరువు కట్టపై నిర్వహించిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన చెరువుల పునరుద్ధరణ కోసం. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మిషన్ కాకతీయ పథకం చిన్న నీటిపారుదల రంగంలో విప్లవాత్మక మార్పులు సృష్టించిందని, దేశానికి ఆదర్శంగా మిషన్ కాకతీయ పథకం నిలిచిందని అన్నారు. రైతులతో పాటు మత్స్యకారుల సంక్షేమం కోసం చెరువులలో చేపలు పెంచేందుకు ఉచితంగా చేప పిల్లల్ని పంపిణీ చేసి వారి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు చెరువు కట్టపై గల కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, గ్రామ సర్పంచ్ చిమ్ముల నరసింహ రెడ్డి, వైస్ ఎంపీపీ మంజుల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

ఇండస్ యూనివర్సిటీ పాఠశాలను ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-జహీరాబాద్

మారుమూల ప్రాంతాల్లో సైతం కార్పొరేట్ విద్యా సంస్థలు పేరుగాంచిన వ్యాపార సంస్థలు రావడం ఎంతో హర్షించదగ్గ విషయమని వైద్య ఆరోగ్య , ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. గురువారం జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోగల రంజోల్ లో ఇండస్ యూనివర్సల్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హజరై ప్రారంభించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంత పెద్ద స్కూల్లో జహీరాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం కానీ ఈ పాఠశాల యజమాన్యం సిఎస్ఆర్ పథకం కింద జహీరాబాద్ ప్రాంతంలోని అనాథ విద్యార్థులను లేదా నిరుపేద విద్యార్థులను కూడా చదివించాలని విజ్ఞప్తి చేశారు. నాడు డబ్బులు ఉన్నటువంటి వాళ్ళు మాత్రమే ఈ విధమైనటువంటి పాఠశాలలో చేరేందుకు హైదరాబాదు, తో పాటు ఇతర పట్టణ ప్రాంతాలకు విద్యార్థులను పంపించేవారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మౌలిక సదుపాయాలు ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో కూడా కల్పించడంతో యూనివర్సల్ లాంటి



పాఠశాలలు వ్యాపార సముదాయాలు పట్టణ ప్రాంతాలకు గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నాయని అన్నారు. వీటితో స్థానిక యువతకు ఉపాధితో పాటు అనేక రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు యూనివర్సల్ పాఠశాల యజమాన్యం జహీరాబాద్లో రెండవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు ఈ పాఠశాలతో తమ ప్రభుత్వ హాయంలో కొనసాగుతున్నటువంటి వివిధ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు కూడా పోటీపడుతారని అన్నారు నేడు సంగారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే పదవ తరగతి ఉత్తీర్ణత శాతంలో మూడవ స్థానంలో నిలిచిందని తెలిపారు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు 298 రెసిడెన్షియల్ పాఠశాలలో ఉంటే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఒక వెయ్యి రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని అన్నారు లక్షా నలభై రెండు వేల విద్యార్థులు విద్యలభ్యసిస్తే నేడు ఆరు లక్షల మంది విద్యార్థిని విద్యార్థులు రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు ఒక విద్యార్థి పై రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ?1,50,000 ఖర్చు చేసి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని కూడా అందించేందుకు అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్ ఎమ్మెల్యే మాణిక్యరావు, రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్, పాఠశాల డైరెక్టర్లు చంద్రికారెడ్డి, రీచారెడ్డి, మంజులారెడ్డి, కోడైరెక్టర్లు విజయ్‌కుమార్, లింగారెడ్డి, బర్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ పాఠశాల డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, రీచారెడ్డి, విజయ్ దేవరకొండ, మాజీ మున్సిపల్ చైర్మన్లు మహంకాళి శుభాష్ అల్లాడి నర్సింలు మురళీకృష్ణ గౌడ్ ముత్యాల లావణ్య చందు నాయకులు భాస్కర్ యాదవ్ గుండప్ప యాదవ్ పాండురంగారెడ్డి సురేందర్ రెడ్డి రామకృష్ణారెడ్డి పెంట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్
- రాష్ట్ర జీపు జాత కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ- సదాశివ పేట

అంగన్వాడీ ఉద్యోగులకు 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి రక్షించాలని, అంగన్‌వాడీలకు పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, అంగన్వాడి ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న టీఏ, డీఏ తక్షణమే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16 నుంచి రాష్ట్రవ్యాప్త జీపు జాత నిర్వహించనున్నారు.జీపు జాత కరపత్రాన్ని గురువారం సదాశివపేట సీఐఈయూ ఆఫీస్ దగ్గర విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అయినా అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను చేయడం లేదన్నారు. ఐసిడిఎస్‌కు 40 శాతం బడ్జెటు ఈసారి తగ్గించిందన్నారు. బడ్జెట్ తగ్గింపు వలన మొత్తం ఐసిడిఎస్ సేవలకు అంతరాయం కలుగుతుందన్నారు. పక్కా భవనాలు పోషకాహారం సెంటర్, మెనూచార్యులు ఖాళీ పోస్టులు తదితర సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్లో ఉన్నాయన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు గ్రాటివిటీ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఇప్పటివరకు అమలు జరపడం లేదన్నారు, సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16న ఆదిలాబాద్ జిల్లాలో జీపు జాత ప్రారంభమై ఈ నెల 21న సంగారెడ్డికి జాత వస్తుందని తెలిపారు. జాతను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు శశికళ, యేసుమని భ్రమరాంబ, అరుణ, ప్రమీల, మారతమ్మ వనిత, స్వప్న, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

గీతమ్ విద్యార్థి వంశీకి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్

నవతెలంగాణ - పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో సీఎస్ఈ (ఏఐ అండ్ ఎంఎల్) రెండో ఏడాది చదుతున్న విద్యార్థి దేవరాజు వంశీ కృష్ణంరాజు అరుదైన ఘనత సాధించి హార్వర్డ్‌ను ఆకర్షించారు. 'అద్విక్' పేరుతో కృత్రిమ మేథ (ఏఐ) సంభాషణ బాట్‌పై చేసిన కృషికి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్, లండన్ లో చోటు దక్కించుకున్నారు. ఈ విషయాన్ని గీతం అధ్యాపకులు డాక్టర్ అనిత, డాక్టర్ త్రినాథరావులు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు."అద్విక కృత్రిమ మేథ సంభాషణ బాట్ అనేది సహజమైన, ఆకర్షణీయమైన సంభాషణలను సులభతరం చేయడానికి అత్యాధునిక సాంకేతికను ప్రభావితం చేసే ఒక గొప్ప ఆవిష్కరణ. ఇది తనదైన సొంత అధునాతన భాషా మోడల్ లో కూడిన అద్భుతమైన వాయిస్ అసిస్టెంట్. ఇది మన పనులను నిర్వహించే విధానంలో విప్లవాత్మక మార్పులు చేయడానికి, ఉత్పాదకతను పెంచడానికి రూపొందించారు. విస్తృతమైన సామర్థ్యాలతో, వివిధ పనులను సులభతరం చేయడానికి, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి అద్విక మన దినచర్యలో సహకరిస్తుంది" అని వారు వివరించారు. ఈ-మెయిల్ కంపోజ్ చేయడం, పంపడం నుంచి రిమైండర్లను సెట్ చేయడం, చేయాల్సిన పనుల జాబితాను రూపొందించడం వరకు అద్విక ఓ విశ్వసనీయ సహచరుడన్నారు. ప్రతి పదాన్ని చూసి టైపు చేసే విధానానికి స్వస్తిపలికి, మంచి పదాలతో రాయగలిగేందుకు ఇది సహకరిస్తుందని వారు తెలిపారు. వర్డ్ డాక్యుమెంట్ లేదా పీడీఎఫ్ అయినా, మన ఆలోచనలకు అనుగుణంగా అద్విక వాటిని చక్కగా, నిర్మాణాత్మకంగా, వృత్తిపరంగా ఫార్మాట్ చేసిన ఫైళ్లగా మార్చి, మన విలువైన సమయం, కృషిని ఆదా చేస్తుందని గీతం అధ్యాపకులు వివరించారు.ముఖ్యమైన సమావేశాలు లేదా గడువులను మనం మర్చిపోకుండా అద్విక గుర్తుచేస్తుందని, దాని సహజమైన ఇంటర్ఫేస్, ఇంటెలిజెంట్ అల్గారిథమ్లతో మన ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉండడమే గాక, గరిష్ట ఉత్పాదకత కోసం మన రోజువారీ కార్యకలాపాలను సులభతరం చేస్తుందని పేర్కొన్నారు. అద్విక నిరంతరం మన పరస్పర చర్యల నుంచి నేర్చుకుంటుంది, కాలక్రమేణా మన ప్రత్యేక రచనా శైలి, పదజాలం, ప్రాధాన్యతలను అర్థం చేసుకుంటుందని, ఇది మన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవనానికి ఓ తోడుగా పనిచేస్తుందని అధ్యాపకులు వివరించారు.తాను ఈ స్థాయి ప్రశంస అందుకోవడానికి నిరంతరం తనకు మద్దతుగా నిలిచిన అధ్యాపకులకు వంశీ కృ తజ్ఞతలు తెలియజేయడమే గాక, వారి



అమూల్య మార్గదర్శనం, ప్రోత్సాహం లేకుండా ఉంటే, ఈ విజయం సాధ్యమయ్యేది కాదని అన్నారు. హార్వర్డ్ వరల్డ్ రికార్డ్ పొందిన కృష్ణంరాజును గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. రామశాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.సీతారామయ్య, సీఎస్ఈ విభాగాధిపతి సుదీప్ సుకుమారన్ కడవిల్, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

శివనగర్‌లో చెరువుల పండుగ సంబరాలు

- ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని శివనగర్ గ్రామంలో గురువారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సంబరాలలో భాగంగా చెరువుల పండుగ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన దరిమిలా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారథ్యంలో అనేక సంక్షేమ శ్రేయోదాయకమైన కార్యక్రమాలు కొనసాగుతున్నాయంటూ సంతోషం వ్యక్తం చేశారు. పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక చదువుతో అనేక ప్రజాహిత కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయన్నారు. నేడు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చెరువుల పండుగ సంబరాలను సాంప్రదాయబద్ధంగా బతుకమ్మలు, ఊరేగింపులు తదితర కార్యక్రమాలతో జరుపుకోవడం మన తెలంగాణ సంస్కృతికి, పల్లె వాతావరణానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలోని జిన్నారం, గడ్డపోతారం, అండూర్, ప్రాంతాలతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గల చెరువుకుంటల వద్ద సంబరాలు, బతుకమ్మలు, ఊరేగింపులు మత్స్యకారుల కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీలతో కార్యక్రమాలు.... శివనగర్ లో చేపట్టిన చెరువుల పండగ కార్యక్రమం సందర్భంగా పిల్లలు పెద్దలు సామూహికంగా నిర్వహించిన ప్రత్యేకమైన ర్యాలీ కార్యక్రమం ఆకర్షణగా నిలిచింది.

బోనాల ఊరేగింపు

జిన్నారం మండల పరిధిలోని అందూరు గ్రామంలో



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉ త్సవాల నేపథ్యంలో నిర్వహించిన బోనాల ఊరేగింపు జాతర అలరించింది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ వెంట శివనగర్ సర్పంచ్ రేఖా కృష్ణ, ఎంపీటీసీ బత్తుల సంతోషి మహేష్, అండూర్ సర్పంచ్ ఖదీర్, ఐకెపి ఎపిఎం నరేందర్ గడ్డపోతారంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి, ఉప సర్పంచ్ మమత వెంకటేష్, గ్రామపంచాయతీ ఈవో నరేష్ బాబు, ఎంపిటిసి జానా భాయ్, గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు నరసింగరావు బృందం, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలోగల గ్రామాల్లో నిర్వహించిన చెరువులు పండుగ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు, స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

గ్రామ దేవతల బ్రహ్మోత్సవాలకు విరాళం

నవతెలంగాణ - గుమ్మడిదల

గుమ్మడిదల మండలం వీరన్న గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ, పోచమ్మ, లింగమయ్య, ఉండ్రాళ్ళమ్మ విగ్రహాల ప్రతిష్టాపనతో పాటు బొడ్రాయి ఏర్పాటు ఉత్సవాలలో గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలు చేశారు. గ్రామదేవతల ఉత్సవాల నిర్వహణకు రూ.2.5 లక్షల విరాళంగా అందించారు. గ్రామ గ్రామాన బోళా శంకరుని రూపాలు, దేవతల విగ్రహాలు విరివిగా ప్రతిష్టాపన చేయడంతో ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో భక్తి పారవశ్యంతో ఉంటారని నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునేలా వేల మంది సభ్యులు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నారని వారి సహాయ సహకారాలు తీసుకుని మీ అవసరాలను తీర్చుకోవాలని ఆయన తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ డి కుమార్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మి నారాయణ, ఎంపిటిసి నాగేందర్ గౌడ్, తుడుం



శ్రీనివాస్, కుమ్మరి వెంకటేష్, వార్డు సభ్యులు మోహన్, యాదగిరి,రాజు,గణేష్, సత్యా నారాయణ, శేఖర్,విజయ్, కుమార్,కరుణాకర్,వీర్ష్,బిక్షపతి, సత్య నారాయణ, గ్యారాల మల్లేష్, జింక గోపాల్, శంకర్,శ్రీనివాస్, చింతల వీరేష్, గ్రామ పెద్దలు, ప్రజలు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో మంత్రి బిజీ

- ఎన్నికలు ప్రచారాన్ని తలపించిన మంత్రి పర్యటన



నవతెలంగాణ-జహీరాబాద్

మంత్రి హరీష్‌రావు గురువారం జహీరాబాద్‌లో బిజీబిజీగా గడిపారు. ఆయన పర్యటన ఎన్నికల ప్రచారాన్ని తలపించింది. ఉదయం 11 గంటలకు జహీరాబాద్ చేరుకున్న మంత్రి హరీష్ రావు ఇండోస్ పాఠశాలను ప్రారంభించారు. ప్రైవేటు ప్రోగ్రాం అయినప్పటికీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సాధిస్తున్న విజయాలను వివరించారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో మొదటి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. మారుమూల ప్రాంతంలో సైతం కార్పొరేట్ సంస్థలు తమ వ్యాపార సముదాయాలను పెంచుకుంటున్నాయని అన్నారు. ఇండోస్ విద్యాసంస్థ యాజమాన్యానికి స్థానికంగా ఉన్న అనాథ నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యను బోధించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అనంతరం జంగమ సమాజం, ఆరెకటిక సమాజం, కల్లుగీత కార్మికులకు జహీరాబాద్‌లో వారి సంక్షేమ భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపు తో పాటు స్థలాలను కేటాయించి పత్రాలను అందించారు. హెం తి కే లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. అక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న అభివృద్ధి తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధికి పోల్చి చెప్పారు. జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మైనారిటీలకు షాదీ ఖానా, వివిధ సంఘాలకు కేటాయించిన నిధుల వివరాలు జహీరాబాద్ పట్టణ అభివృద్ధికి కేటాయించిన నిధుల వివరాలను తెలిపారు. దీంతో అక్కడున్న ప్రజలు ఎన్నికల వాతావరణం ప్రారంభమైందని గుసగుసలాడారు. అనంతరం పట్టణంలో వివిధ కల్యాణ మండపాల్లో జరుగుతున్న వివాహాది శు భకార్యాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అన్ని వర్గాలను ఆకట్టుకునేందుకు చేస్తున్న మంత్రి మాటల్లో ఏదో మతలబ్ ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఆయన పర్యటన ఎక్కడా స్థానిక ఎమ్మెల్యేను గెలిపించాలని ప్రకటించలేదు. కేవలం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని మాత్రం కోరారు. ఆయన మాటల్లోని మర్మం త్వరలో తెలుస్తుందని అక్కడ చర్చించుకోవడం కనిపించింది.

చెరువుల కబ్జాలను అరికట్టలేని ప్రభుత్వం

- చెరువుల పండుగను చేసుకోవడం సిగ్గుచేటు
- టీపీసీసీ నాయకులు వై నరోత్తం



నవతెలంగాణ-జహీరాబాద్: జహీరాబాద్ నియోజకవర్గంలో సాగునీటి చెరువులు చాలా ఉన్న ఏ ఒక్క చెరువు కూడా సాగునీరు అందివ్వడం లేదు. సాగునీటి చెరువులు మాత్రం కబ్జాకు గురి అవుతున్నాయి. ఆనేకుంట, ఊట చెరువు, కోహిర్ మండలం పర్వపల్లి తైదుల చెరువు, జహీరాబాద్ మునిసిపాలిటీలో దోబీ వాగు, ఇలాంటి చెరువులన్నీ కబ్జాకు గురి అవుతున్నాయి. ఈ కబ్జాలపై అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేశాం. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు. ఇది ప్రభుత్వ తప్పిదమా? అధికారుల తప్పిదమా? లేదా ప్రభుత్వం, అధికారులు కలిసే చేస్తున్నారా? ప్రభుత్వం ఈరోజు చెరువుల పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉంది' అని టీపీసీసీ నాయకులు వై నరోత్తం అన్నారు. సాగునీరు ఇవ్వలేనందుకా పండగ, చెరువులు కబ్జాకు గురి అవుతున్నందుకా ఈ పండగలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా చెరువుల అక్రమ కబ్జాలను అరికట్టి చెరువుల కింద ఉన్న రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి,మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్,మహ్మద్ యూసుఫ్, సుధాకర్,నబీసాబ్,తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే జిఎంఆర్ సొంత నిధులతో దేవాలయాల నిర్మాణానికి పెద్దపీట



నవతెలంగాణ-గుమ్మడిదల : గుమ్మడిదల మండలం వీరన్న గూడెం గ్రామంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సొంత నిధులతో గ్రామ దేవతల దేవాలయాలు పోచమ్మ తల్లి, దుర్గమ్మ తల్లి, బొడ్రాయి తదితర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో.. ప్రజల సహాయ సహకారాలతో దేవాలయాల అభివృద్ధికి, పునర్నిర్మాణాలకు కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లడమే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం నిర్వాహకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్‌కు గజమాలతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో ఎంపిపి సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ పి మమత వేణు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ హుస్సేన్, నాయకులు కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సిరిపుర పాఠశాలలో సరస్వతి విగ్రహం ఏర్పాటు



నవతెలంగాణ-హత్నూర : పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయాలనే దృఢ సంకల్పంతో గురువారం హత్నూర మండలంలోని సిరిపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1997-1998 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ మచ్చ విజయలక్ష్మి నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు నడక విద్య నేర్చుకున్న పాఠశాలను మర్చిపోలేక సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకొని విద్యాబుద్ధులు నేర్చుకుని వివిధ హోదాల్లో స్థిరపడ్డ మేము పాఠశాలకు ప్రతి సంవత్సరం ఏదో ఒక విధంగా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా కలుసుకోవడం జరిగిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అనంతరామ గౌడ్, మోహన్, యాదగిరి, ఖలీల్, ఆసిఫ్, బీరప్ప, సంతోష్, శ్రీకాంత్ గౌడ్,గంగయ్య గ్రామస్తులు కనకచారి, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకుల విద్యాసంస్థల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి


సంగారెడ్డి జిల్లా మైనారిటీ గురుకుల విద్యాసంస్థల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో టీచింగ్ నాన్ టీచింగ్ విభాగంలో ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా డి ఎమ్ డబ్ల్యూ ఓ అరుణ్ కుమార్, ఆర్ఎల్సీ డాక్టర్ డీ. నర్సింహ్మ గురువారం తెలియజేశారు. మైనార్టీ బాలికల విద్య సంస్థల్లో ఖాళీల వివరాలు: (కేవలం మహిళలకు మాత్రమే) జూనియర్ లెక్చరర్స్ విభాగంలో.. ఇంగ్లీష్-1 గణితం-1 జంతుశాస్త్రం-2 వృక్షశాస్త్రం-1 సివిక్స్-1 చరిత్ర-1. పీజీటీ విభాగంలో ఖాళీల వివరాలు: ఇంగ్లీష్-2 ,ఫిజిక్స్-1, సైన్స్-1, పీఈటీ-2. నాన్ టీచింగ్ విభాగంలో ఖాళీలు : డిప్యూటీ వార్డెన్-1, హౌస్ కీపింగ్-1. మైనార్టీ (బాలుర)గురుకుల విద్యాసంస్థలో ఖాళీల వివరాలు: (జనరల్ ఖాళీలు): జూనియర్ లెక్చరర్స్ ఖాళీలు తెలుగు-2, గణితం -1- ఫిజిక్స్-2 జంతుశాస్త్రం-1 వృక్షశాస్త్రం-2 కామర్స్-2 ఎకనామిక్స్-1 సివిక్స్-1 పీజీటీ ఖాళీల వివరాలు : ఇంగ్లీష్ -1, ఫిజిక్స్-1, బయాలజీ-1, టీజీటీ తెలుగు-1, పీఈటీ-1. నాన్ టీచింగ్ విభాగంలో ఖాళీలు: స్టాఫ్ నర్స్-2 ,డిప్యూటీ వార్డెన్-1, పీసీఈ- -2 ఖాళీలు ఉన్నాయని ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూన్ 10 వ తేదీ 2023 సాయంత్రం 5 గంటల లోపు సంగారెడ్డి ఆర్ఎల్సీ కార్యాలయం లో సమర్పించిగలరు. చిరునామా : ఆర్ఎల్సీ కార్యాలయం తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల (బాలుర) కాశీపూర్ గ్రామం, ఓడీఎఫ్ రోడ్, రిజిస్టర్ ఆఫీస్ పక్కన, కందీ, సంగారెడ్డి జిల్లా.ఫోన్ 7673917990లో సంప్రదించాలన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం



బొల్లారం మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ నాయకుడు వట్టిపల్లి నవీన్ యాదవ్ వివాహ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నేత, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంజిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ సభ్యులు గణేష్, చంద్రశేఖర్,రఫీ,దొరబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



మృగశిర కార్తె సందర్భంగా చేపలకు భలే డిమాండ్



నవతెలంగాణ-కొల్చారం

కొల్చారం మండలంలో గురువారం మృగశిర కార్తె సందర్భంగా చేపలకు భలే డిమాండ్ ఏర్పడింది. పెద్ద ఎత్తున ప్రజలు చేపలు కొనుగోలు చేయడం కనిపించింది. మృగశిర రోజు తప్పకుండా చేపలు తినాలనేది ఆనవాయితీగా వస్తోంది. కొర్రమీను చేపకు మామూలు రోజుల్లో కిలో రూ.300 ఉండగా నేడు రూ.500 నుంచి రూ.600 వరకు, బొచ్చ, రౌట చేపలు రూ.150లకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ఉచిత చేప పిల్లలు చెరువుల్లో వేయడం వల్ల చేపల ఉత్పత్తి బాగా పెరిగిందని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం

నవతెలంగాణ-మెదక్ టౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనుందని ఇందుకోసం ఆన్‌లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం తెలిపారు. 18 నుంచి 55 సంవత్సరాల లోపు వయస్సు కలిగి, గ్రామీణ ప్రాంతాలలో ఒక లక్ష 50 వేలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు వార్షికాదాయం కలిగిన వారు ఈ ఆర్థిక సహాయం పొందుటకు అర్హులని ఆయన తెలిపారు. అయితే ఈ ఆర్థిక సహాయం కుటుంబంలోని ఒకరికి మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. అదే విధంగా గత ఐదు సంవత్సరాల లోపు ఏ ప్రభుత్వ శాఖ ద్వారా అయినా ఆర్థిక లబ్ది పొందినా, 2017-18 లో రూ.50 వేలు లబ్ది పొందిన వారు ఈ ఆర్థిక సహాయానికి అనర్హులని ఆయన తెలిపారు. ఆర్థిక సహాయం పొందగోరే కుల వృత్తులు, చేతివృత్తుల వారు ఆన్‌లైన్‌లో ఈ నెల 20 తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న తరువాత అట్టి దరఖాస్తు వెంట కుల, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ , పాస్ పోర్టు సైజు ఫొటో లను జతపరచి సంబంధిత మండల పరిషత్, మునిసిపల్ కార్యాలయాలలో సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-చేగుంట

గత 20 సంవత్సరాలుగా అంగన్వాడి భవనం అసంపూర్తిగా ఉండడం చూసి మండల ఎంపీపీ సొంత నిధుల కేటాయించానని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. మండలం ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామంలో గురువారం అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనానికి మండల పరిషత్ నిధుల నుంచి నిధులు కేటాయించి భవనం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అంగన్వాడి భవనం అసంపూర్తిగా ఉండడంతో స్థానిక సర్పంచ్ సత్తెమ్మ, ఎంపీటీసీ శోభ తమ దృష్టికి రావడంతో మండల పరిషత్ నిధుల నుంచి రూ.3 లక్షల నిధులు కేటాయించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా భవనాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎక్కడైనా మండలంలో అసంపూర్తి భవనాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల సహకారంతో పూర్తి చేసే విధంగా కృషి చేస్తానన్నారు. రామాయంపేట ప్రాజెక్టు సిడిపిఓ స్వరూప రాణి , సూపర్వైజర్ షైనీ సువర్ణలు ఎంపీపీ మాసుల శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్తమ్మ, ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప రాణి, సూపర్వైజర్ షైనీసువర్ణ , ఎంపీటీసీ శోభా, సొసైటీ చైర్మన్ రాములు, ఉప సర్పంచ్ స్వామి , అంగన్వాడి టీచర్లు సుగుణ, రేణుక, చంద్రకళ, సుగుణ, నాయకులు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లంతా అసంతృప్తితోనే ఉన్నారు

ధాన్యం రైస్ మిల్లులకు పంపించడానికి ప్రయత్నం చేయాలి
సర్పంచులు త్వరలోనే పార్టీ మారడానికి సిద్ధంగా ఉన్నారు
బీజేపీ నాయకులు మురళీయాదవ్, నగేష్‌లు



నవతెలంగాణ-చిలిపిచేడ్

సర్పంచ్‌లంతా అసంతృప్తితోనే ఉన్నారు. టికెట్ రాకపోతే నువ్వు కుడి బుజం ఎడమ బుజం అనుకున్న నాయకులు కూడా నిన్ను విడిచి వెళ్లిపోతారని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, నాగేష్‌లు ఎమ్మెల్యే మదన్ రెడ్డి పైన ఫైర్ అయ్యారు. మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ రైతులు కల్లాలల్లో రెండు నెలల నుంచి పడిగాపులు కాస్తుంటే ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు మాత్రం దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారని ఎద్దేవా చేశారు. స్థానికంగా ఉన్న నాయకులకు , ఎమ్మెల్యేకు కానీ ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వారం రోజుల్లో వడ్లు కొనుగోలు చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇదే చిట్కూల్ గ్రామంలోనే చైర్మన్ ఉంటాడు అయినా కూడా వడ్లు ఎందుకు కొనుగోలు చేస్తలేరో సమాధానం చెప్పాలన్నారు. అనంతరం అజ్జమర్రి మాజీ సర్పంచ్ నాగేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఎమ్మెల్యే కాకముందే తాను సర్పంచ్‌ను అయ్యానని, ఇటీవల జరిగిన చెక్ డ్యామ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి తనను గెలిపించానని మాట్లాడటం సబబు కాదని, ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. మదన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం కోసం గడప గడపకు వెళ్లి కాళ్ళు మొక్కి మరి గెలిపించినామన్నారు. ఎమ్మెల్యే ప్రక్కన ఉన్న ఏ ఒక్క సర్పంచ్ కూడా సంతృప్తిగా లేరన్నారు. సర్పంచ్‌ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నావ్, బిల్లులు కూడా ఆపుతావేమోనని మాత్రమే సర్పంచ్‌లు నీ ప్రక్కన ఉన్నారన్నారు. నీకు టికెట్ రాదని తెలిసిన మరుక్షణమే నిన్ను రాజకీయంగా బొంద పెట్టడానికి రెడీగా ఉన్నారని ఎమ్మెల్యేపై నాగేష్ ఘాటు విమర్శలు చేశారు. ఉద్యమ ద్రోహులను ప్రక్కన పెట్టుకొని, ఉద్యమకారులను ప్రక్కకు పెడుతున్నావని, కార్యకర్తలను కాపాడుకో అని అన్నారు. కార్యకర్తలను దూరం పెడుతున్నావ్ కాబట్టే నాలాంటి వాళ్ళు వేరే పార్టీలకు వెళ్తున్నరన్నారని నగేష్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు దశరథ్, బిజెపి నాయకులు నగేష్, సత్యం పాల్గొన్నారు.

మహిళా ప్రాంగణంలో న్యాయ అవగాహన సదస్సు



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ ఉత్తర్వుల ప్రకారం జిల్లా న్యాయ సేవధికారి సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శశిధర్ రెడ్డి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి జె. హనుమంతరావు గురువారం మహిళా ప్రాంగణంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి హనుమంతరావు మాట్లాడుతూ చట్టాలపైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. మన హక్కులు తెలుసుకొని మహిళ సాధికారత కోసం పాటుపడాలన్నారు. చదువుల్లో ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. బాలికలకు ఉచిత న్యాయ సహాయ సేవ గురించి వివరించారు. న్యాయ సలహా కావాలంటే న్యాయ సేవ అధికారి సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ సదస్సులో ఇంచార్జ్ మహిళా ప్రాంగణం పర్యవేక్షకులు సుకన్య, మెడికల్ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ కొని చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-హవెలిఘనపూర్

హవేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లి శివారులో బుధవారం కారు బైక్ ఢీకొని గాయాలై హైదరాబాదులో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. హవేలీ ఘనపూర్ మండలంలోని ఫరీద్ పూర్ గ్రామానికి చెందిన సారా రాములు (46) మృతి చెందాడు. రాములు వ్యవసాయం, మేస్త్రి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం రాత్రి పనులు ముగించుకుని మెదక్ నుంచి బైక్‌పై ఫరీద్ పూర్ వెళ్లే క్రమంలో కూచన్ పల్లి శివారులో ముత్తైపల్లి వైపు నుంచి వస్తున్న కారు ఢీ కొనడంతో వాహనం నడుపుతున్న రాములుకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో రాములును అంబులెన్సులో మెదక్ ఆసుపత్రికి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు హైదరబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాములు మృతి చెందాడు. మృతుని కుమారుడు రాంమోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మోహన్ రెడ్డి తెలిపారు.

19న మండల సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-నంగునూరు

ఈ నెల 19న నంగునూరు మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ జాప అరుణాదేవి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 గం.లకు నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు. నంగునూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు సమయానికి హాజరు కావాలని కోరారు. మండల స్థాయి అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని ఆదేశించారు. ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరయ్యే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

- గ్రామాలలో నెలకొన్న పండగ వాతావరణం
- దండుపల్లిలో బతుకమ్మ ఆడి బోనం ఎత్తిన జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/ మనోహరాబాద్

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి గ్రామంలో సర్పంచ్ బోనం ఎత్తుకొని గ్రామ ఊర చెరువు వరకు ర్యాలీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా చెరువు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలతో బంగారు తెలంగాణగా మార్చాడన్నారు . ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలతో ర్యాలీగా తరలి వెళ్లారు గ్రామంలోని పార్టీ నాయకులు మహిళలు ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని కూచారంలో సర్పంచ్ నరేందర్ రెడ్డి, మహాసభ మండల అధ్యక్షులు నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ కూడలి వద్ద మహిళలంతా బతుకమ్మ పాటలు పాడి, ఆటలు ఆడారు. బోనాలను ఎత్తుకుని ర్యాలీగా తరలి వెళ్లారు. మత్స్యకారులు చేపలవలతో ప్రదర్శన నిర్వహించారు. కోనాయిపల్లి పీటిలో రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ధర్మేందర్‌ల ఆధ్వర్యంలో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు పోతారం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్ రెడ్డి ఇంచార్జ్ సర్పంచ్ వీరేష్ ఆధ్వర్యంలో గ్రామ పెద్ద చెరువు వరకు సహపంక్తి భోజనాలు చేశారు. గౌత జిగుడలు సర్పంచ్ వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుక కుమార్ల ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో ఊర చెరువుకు తరలి వెళ్లారు.

నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల కేంద్రంలో పలు గ్రామాల్లో గురువారం చెరువుల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాసంపల్లి చెరువు వద్ద గల గరిగేపోట్టి మైసమ్మ ఆలయం వద్ద నార్సింగి గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ ఉత్సవాల్లో బతుకమ్మ, బోనాలు, డప్పు చప్పుళ్ల మధ్యలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చెరువుల పునర్జీవంతో 25,97,437 ఎకరాలు సాగులోకి రావడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. రూ 3.825 కోట్లతో 12 వేల చెక్ డాం నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. వీటిలో 650 చెక్ డ్యామ్‌ల నిర్మాణం పూర్తయ్యాయన్నారు. అడుగంటిపోయిన భూగర్భ జలాలు మిషన్ కాకతీయ, చెక్ డ్యాంల నిర్మాణంతో 680 టీఎంసీల నీరు వృద్ధి చెందిందన్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం సాగునీటి పారుదల శాఖ చెరువుల పండుగను నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ , బోనాలతో ఊరేగింపుగా గుడి వద్దకు చేరుకున్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో మైసమ్మకు బోనాలు సమర్పించారు, బతుకమ్మ ఆడారు. తదనంతరం చెరువులో బోనాలను వదిలారు. ఈ సందర్భంగా గుడి వద్ద పండగ వాతావరణం నెలకొంది. భోజనాల అనంతరం కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి, ఎమ్మార్వో సత్యనారాయణ, ఎంపీఓ సతీష్, స్పెషల్ ఆఫీసర్ రాజేష్, ఎస్ఐ నర్సింలు, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, ఉప సర్పంచ్ కాలేరు యోగి, రైతు బంధు సమితి అధ్యక్షుడు యెన్నం లింగా రెడ్డి, ఎంపీటీసీలు సత్యనారాయణ, ఆకుల సుజాత గౌడ్, ఈఓ వెంకటేష్, ఐకేపీ సీసీ శంకర్, సొసైటీ మాజీ చైర్మన్ తౌర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నిజాంపేట

మండల వ్యాప్తంగాఅన్ని గ్రామాలలో గురువారం ఊరురా చెరువుల పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామాలలోని మహిళలు బోనాలు జల పందిరి బతుకమ్మలతో డప్పు చప్పుళ్ళ, డిజె సౌండ్ల మధ్య ఊరేగింపుగా చెరువుల వద్దకు చేరుకొని కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమావేశం నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. చెరువు కట్టలపై ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి సాయిబాబా, ప్రజా ప్రతినిధులు నిజాంపేట ఇన్చార్జి తహసిల్దార్ మహేందర్, జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్, బీఆర్ఎస్ వి నాయకులు రంజిత్ గౌడ్, మా వురం రాజు, నాగరాజు, నార్లాపూర్ సర్పంచ్ అమర సేనా రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ్, గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, వెంకటాపూర్ సర్పంచ్ అనిల్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు దయాకర్, మహిపాల్, ధర్మారెడ్డి, రాజేందర్ , కల్వకుంట సర్పంచి కృష్ణవేణి మధుసూదన్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ బిక్షపతి, అధికారులు నాయకులు గ్రామ మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చెరువుల పండుగ ఉత్సవాలను ఉమ్మడి వెల్దుర్తి మాసాయిపేట్ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాల నుంచి చెరువుల వద్దకు బోనాలు బతుకమ్మలతో మహిళలు మత్స్యకారులు చలవ పందిళ్ళ డప్పు చప్పుల నృత్యాలు చేస్తూ తరలి వెళ్లారు. ఈ ఉత్సవాలకు ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచులు వెల్దుర్తి సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు డిపిఓ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు ప్రత్యేక పూజలు చేసి చెరువులో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ప్రతి ఊరికి చెరువులను తీర్చిదిద్దడంతో నేడు జలకల ఉట్టిపడుతుందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో 26,669 ఎకరాలకు నీరు అందించే సంకల్పంతో పనులు సాగుతున్నాయన్నారు. ప్రతి గ్రామాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ ఆశయమన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు అధికారులు తహసీల్దార్ నాగవర్ధన్ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం పెద్ద శంకరంపేటతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో చెరువుల దగ్గర బోనాలు బతుకమ్మల కోలాటాల ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. పెద్ద శంకరంపేటలో దుర్గాభవాని మందిరం నుంచి బోనాలు నెత్తిన పెట్టుకొని భాజా భజంత్రీలతో ఊరేగింపుగా తిరుమలాపూర్ చెరువు వద్దకు వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించడంతోపాటు బతుకమ్మ పాటలు పాడి ఆటలు ఆడారు. ఆయా చెరువుల వద్ద గ్రామస్తులందరికీ భోజన ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ . పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపిటిసిలు వీణ సుభాష్ గౌడ్ దత్తు దామోదర్ స్వప్న రాజేశ్వర్ ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, ఎంపీ ఓ విట్టల్ రెడ్డి ఆయా గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని వివిధ గ్రామాల్లో చెరువుల పండుగను ముదిరాజ్‌లు, అధికారులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గంగపుత్రులు బతుకమ్మలు, బోనాలు ఊరేగింపు నిర్వహించారు. ఇందులో భాగంగా ఊరేగింపుగా వెళ్లిన గంగపుత్రులు చెరువుల వద్దకు చేరుకున్నారు. అనంతరం చెరువుల వద్ద సర్పంచ్‌లు, ప్రత్యేక అధికారుల సమక్షంలో పండగను ఘనంగా నిర్వహించారు.

నిరుపేద వధువు పెళ్లికి పలువురి చేయూత



నవతెలంగాణ-నార్సింగి

మాలోత్ మోహన్-మాలోత్ సంగీతల కూతురు అమీనా వివాహం గురువారం నార్సింగి మండలం నర్సంపల్లి పెద్ద తండాలో జరిగింది. ఈ పెళ్లికి పలువురు నాయకులు వేరువేరుగా తమ వంతు సహాయం అందజేశారు. నార్సింగి జెడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం అందజేయగా, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముడావత్ భాషా నాయక్ పుస్తె మట్టెలు, పిఏసిఎస్ డైరెక్టర్ బిక్యా నాయక్ బియ్యం అందజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం నార్సింగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ వివాహానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వధువు తల్లిదండ్రులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ - నిజాంపేట

మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిజాంపేట మండలకేంద్రంలో గురువారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బండారి దుబ్బారాజు జయమ్మల కుమార్తె ప్రవళిక, వివాహానికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ సభ్యులు పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మైనంపల్లి హనుమంత రావు రోహిత్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ఓ సభ్యులు జాల శ్రీకాంత్, వడ్ల శ్రీనివాస్, మాసుల నాగరాజు, బెస్త గణేష్, సోను తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ సాయం..





ప్రజాసేవనే పరమావధిగా భావించే పంజా విజయ్ కుమార్, నిజాంపేట్ మండలం, నస్కల్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన కీర్తి శేషులు మెట్టు నారాయణా లక్ష్మి కుమార్తె వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు. తన మిత్రులు అయిన నిజాంపేట్ ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు జాల పోచయ్య, జి.పి.స్వామి, శ్రీకాంత్, మెట్టు శంకరయ్య, మెట్టు పెద్దబాలయ్య, నస్కల్ ముదిరాజ్ సంఘం మత్స్య శాఖ అధ్యక్షులు మెట్టు వెంకటేష్, మెట్టు స్వామి, చంద్రం, నరేష్, శివ, నవీన్, బాబు, రంజిత్, భాను చేతుల మీదుగా వధువుకు పుస్తె మట్టెలు అందజేశారు. తన సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తానని, పేదలకు ఎలాంటి ఆపద వచ్చినా తాను ఎల్లవేళలా తోడుగా నిలుస్తానన్నారు. తాను చేసే సేవా కార్యక్రమాలకు ఎన్ని అడ్డంకులు, విమర్శలు వచ్చినా కొనసాగిస్తానని తెలిపారు. ప్రజల అండదండలు ఉన్నన్ని రోజులు, వారికి తోడుగా ఉంటానని జెడ్పీటీసీ విజయ్‌కుమార్ తెలిపారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత



నవతెలంగాణ-నంగునూరు

పోగొట్టుకున్న సెల్ ఫోన్ రాజగోపాల్ పేట పోలీసులు సిఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి బాధితుడికి అందజేశారు. రాజగోపాల్ పేట ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. రాజగోపాల్ పేట గ్రామానికి చెందిన గుండబోయిన రాజేష్ తన మొబైల్ ఫోన్ గ్రామంలో జరిగిన ఫంక్షన్ లో రెండు నెలల క్రితం పోగొట్టుకున్నాడు. దీంతో అతను రాజగోపాల్ పేట పీఎస్ లో ఫిర్యాదు చేశాడు. సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ యాప్ లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. సెల్ ఫోన్ వినియోగిస్తున్న వ్యక్తి ఫోన్ నెంబర్ వివరాలు పోలీసులకు తెలియడంతో వెంటనే అతడిని గుర్తించి అతని వద్ద నుంచి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ కి పిలిపించి ఎస్ఐ రాజు గౌడ్ సెల్ ఫోన్ ను బాధితునికి అందజేశారు.

బొడ్రాయి పండుగలో ఈటెల రాజేందర్



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి భూలక్ష్మి, నాభిశీల, పోచమ్మ, దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ హాజరయ్యారు. బీజేవైఎం జనరల్ సెక్రెటరీ గోపగోని అరవింద్, చీకట్ల అజయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, రాంగోపాల్ రెడ్డి,దున్నపోతుల అంజి, దున్నపోతుల అనిల్, దండుగుల శ్రీకాంత్, దండుగుల నవీన్, దున్నపోతుల అంజి, దున్నపోతుల అనిల్, కుంచం అంజి, పాల్గొన్నారు.

భూ వివాదంలో వ్యక్తిపై దాడి

- సిద్దిపేట జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీముద్దీన్ కుమారుడు దాడి చేశాడన్న బాధితుడు
- వారి భూమికి దారి ఇవ్వకపోవడం వల్లే దాడి చేశారని బాధితుడి ఆవేదన
- న్యాయం జరిగేలా చూడాలని ఎంపీ ప్రభాకర్ రెడ్డిని వేడుకున్న బాధితులు
- కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఏఎస్ఐ సాయిలుకు ఎంపీ ఆదేశం





నవతెలంగాణ-దౌల్తాబాద్

జిల్లా కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ రహీముద్దీన్ కుమారుడు సయ్యద్ ఖలీలుద్దిన్ తనపై తన అనుచరులతో కలిసి దాడి చేశాడని మండల కేంద్రానికి చెందిన పాపగౌని ప్రవీణ్ గౌడ్ తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌గౌడ్ మాట్లాడారు. తమకు చెందిన వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 900 ఆనుకొని 119 సర్వే నెంబర్‌లో వ్యవసాయ భూమి సిద్దిపేట జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీముద్దీన్ కుమారుడు ఖలీలుద్దిన్, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్ మరి కొంత మంది బీఆర్ఎస్ నాయకులు కలిసి మూడు సంవత్సరాల క్రితం కొనుగోలు చేశారన్నారు. వారి భూమిలోకి మా వ్యవసాయ భూమి నుంచి దారి ఇవ్వాలని గత మూడు సంవత్సరాల నుంచి తీవ్ర ఇబ్బందులు పెడుతూ మా కుటుంబాన్ని మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దారి ఇవ్వడానికి మేము ఒప్పుకోకపోవడంతో టిప్పన్ కట్టి రెవెన్యూ అధికారుల అండదండలతో హద్దులు మా భూమిలోనికి మార్చి దారి తీసుకోవడానికి యత్నించారని ఇదేంటని మండల సర్వేయర్ సాయి కృష్ణను ప్రశ్నిస్తుండగా సిద్దిపేట జిల్లా కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ రహీముద్దీన్ కుమారుడు సయ్యద్ ఖలీల్ తన అనుచరులతో మూకుమ్మడి దాడి చేసి విచక్షణారహితంగా రాళ్లతో కొట్టారని తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని బాధితుడు పేర్కొన్నాడు. అనంతరం మండల కేంద్రంలో ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని ఎంపీతో మొరపెట్టుకున్నాడు. స్పందించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అక్కడే ఉన్న ఏఎస్ఐ సాయిలును పిలిచి బాధ్యులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆదేశించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చెరుకు



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రానికి చెందిన ఉమ్మడి ముత్యం రెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని గురువారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. వారితోపాటు దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, గొడుగుపల్లి తాజా మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి, బండారు లాలు ఉన్నారు.



సీఎం కేసీఆర్ వచ్చాకే చెరువుల్లో జలకళ



నవతెలంగాణ-దుబ్బాక, దుబ్బాక రూరల్

సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే దుబ్బాక నియోజకవర్గంలోని ప్రతి పల్లె చెరువులకు కాల్వల ద్వారా నీరు అందుతున్నాయని, తద్వారా చెరువుల్లో జలకళ ఉట్టిపడుతుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిట్టాపూర్, పోతారం, కమ్మర్పల్లి గ్రామాలల్లో పాటు దుబ్బాక పట్టణ పరిధిలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనితా భూంరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండగ, సాంస్కృతిక హేళ, కట్టలపై భోజనాల కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అంతకుముందు మహిళలు తెలంగాణ బోనాలు, బతుకమ్మలతో ఊరు వాడలో కోలాహలంగా తలపించింది. కార్యక్రమంలోఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, సర్పచులు పర్స నర్సయ్య, రాజయ్య, జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీలు రాం రెడ్డి, కనకయ్య, గ్రామ మహిళలు ఆశ, అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు ఉన్నారు

సీపీఐ ప్రజా గర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చేర్యాల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ నెల 11న కొత్తగూడెం లో సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ప్రజాగర్జన సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ప్రజాగర్జన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రజలను మభ్య పెడుతున్నాయన్నారు. మాయమాటలతో మభ్య పెట్టే పాలకవర్గాలకు బుద్ధి చెప్పడానికి ప్రజలను చైతన్య పరచడానికి జరిగే ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి బండారి సిద్దయ్య, మద్దూరు మండల కన్వీనర్ వలబోజు నర్సింహా చారి,చేర్యాల పట్టణ కార్యదర్శి ఉడుగుల శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గూడెపు సుదర్శన్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, సిద్దిరాం బద్రయ్య, శెట్టె అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తుల వారికి లక్ష ఆర్థిక సాయం



నవతెలంగాణ-సిద్దిపేట

మన వార్డులోని విశ్వబ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ, రజక, కుమ్మరి, మేదరి వంటి కులవృత్తులు, చేతివృత్తులనే నమ్ముకొని జీవిస్తున్న వారు ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయం స్కీముకు దరఖాస్తు చేసుకోవాలని 23వ వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 20లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పాస్ పోర్టు సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, ఫుడ్ సెక్యూరిటీ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్, పాన్ కార్డ్ జిరాక్స్ ప్రతులు అవసరమన్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు 10 వరకు అవకాశం

నవతెలంగాణ-దుబ్బాక

డిగ్రీలో మొదటి విడత ప్రవేశాలకు ఈ నెల 10 వరకు అవకాశం ఉందని దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. బిఎ- హెచ్ఈపి ఇంగ్లీష్ మీడియంలో 60, తెలుగు మీడియంలో 60 సీట్లు, బీకాం-కంప్యూటర్ అప్లికేషన్స్ (ఇంగ్లీష్ మీడియం)లో 60, బీఎస్ సి- బిజెడ్ సి (ఇంగ్లీష్ మీడియం) 60 సీట్లు ఉన్నాయని వెల్లడించారు. ఇంటర్ పూర్తయిన విద్యార్థులు డిగ్రీలో చేరేందుకు దోస్త్ వెబ్ సైట్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లాధికార ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రయాణీకులకు ఇబ్బందులు తలెత్తకుండా మండలంలో ప్రారంభించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గురువారం విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రం నుంచి బేగంపేట గ్రామ రోడ్డుపై కంకరతో రాత్రి వేళల్లో ప్రయాణీకులు ప్రమాదాల బారిన పడుతున్నారని త్వరితగతిన బీటీ రోడ్డు పనులు పూర్తిచేయాలని రాజశేఖర్ రెడ్డి ప్రజాప్రతినిధులను కోరారు.

మండల వ్యాప్తంగా ముగిసిన కంటి వెలుగు

- సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్



నవతెలంగాణ-తొగుట

జనవరి 19వ తేదీన ఘనంగా ప్రారంభించిన కంటి వెలుగు 2 శిబిరం ముగిసిందని వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనవరి 19వ తేదీన మండల కేంద్రంలో ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం రాంపూర్ గ్రామంలో ముగిసిందన్నారు. మండలంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో 22 గ్రామ పంచాయతీలలో విజయవంతంగా పూర్తి చేసుకోవడం గొప్ప విషయమన్నారు. అన్ని గ్రామాలలో కార్యక్రమానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 19089 మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. 3691 మందికి (రీడింగ్)పేపర్,బుక్స్ చదువుకోవడానికి అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమారి, ఏఎన్ఎం రజిని, అనురాధ, అప్తో మెట్రిస్ట్ సాయిలు, డిఈఓ, ఆశా కార్యకర్తలు స్వేచ్ఛ, కవిత, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- గజ్వేల్ ఏసీపీ రమేష్ బాబు



నవతెలంగాణ-గజ్వేల్

ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో నకిలీ విత్తనాలు అమ్మితే, సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ఏసీపీ రమేష్ బాబు హెచ్చరించారు. గురువారం గజ్వేల్ పట్టణంలో పలు ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణం ఆకస్మిక తనిఖీ చేశారు. లైసెన్సులు రికార్డులను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని రైతులు ఆర్థిక బలోపేతం కావడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే వ్యవసాయ చట్టాలతో పాటు పోలీసు చట్టాలను ఉపయోగిస్తామని ఆయన హెచ్చరించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వ్యాపారులు అడ్డదారులో వ్యాపారాలు చేయకూడదన్నారు. కాలం చెల్లిన విత్తనాలు ఫర్టిలైజర్ యజమాని ఇచ్చిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని రైతులను కోరారు. ప్రభుత్వం ఆమోదం పొందిన విత్తనాలను నాణ్యమైనవి విక్రయించి రైతులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వీరప్రసాద్, వ్యవసాయ అధికారి నాగరాజు ఉన్నారు.

వర్గల్‌లో మరో ఆధ్యాత్మిక కేంద్రం

- 11న శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి చేతుల మీదుగా ప్రారంభం
- శ్రీ విద్యాదరి క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి



నవతెలంగాణ-వర్గల్

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రానికి అనుబంధంగా శ్రీ శంకర మఠం, శ్రీ శారద స్మార్త వేద విద్యాలయం రూపుదిద్దుకోగా ఈ నెల 11వ తేదీన సర్వజ్ఞ పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి చేతుల మీదుగా ప్రారంభం కానున్నది. దీంతో వర్గల్ సిగలో మరో ఆధ్యాత్మిక కేంద్రం చేరుకుందని క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. ముఖ్యంగా శంభూగిరి కొండలపై వెలసిన శ్రీ విద్యాధరి క్షేత సముదాయానికి మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకోగా, శ్రీ విద్యాదరి క్షేత్రం ఇప్పటికే భక్తుల పాలిట కొంగుబంగారమై ఇలవేల్పుగా, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విలసిల్లుతోంది. శ్రీ శంకరమఠం, శ్రీ శారదా వైదిక స్మార్త వేద విద్యాలయ ఏర్పాటుతో వర్గల్ క్షేత్ర సముదాయం మరింత ప్రసిద్ధికెక్కనుంది. కాగా కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆగమనాన్ని పురస్కరించుకొని ఈ నెల 11న ఉదయం 8:30 కు వర్గల్ చౌరస్తా , గౌరారం రాజీవ్ రహదారి నుంచి పూర్ణకుంభ స్వాగతం పలుకుతూ వర్గల్ ప్రధాన ఆలయం వరకు శోభాయాత్ర ఉంటుందని చైర్మన్ చంద్రశేఖర శర్మ సిద్ధాంతి స్పష్టం చేశారు. ఆలాగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామి వారి అనుగ్రహ భాషణం ఉంటుందని తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు స్వామి వారు వర్గల్ క్షేత్రంలో శ్రీ చంద్రమౌళీశ్వర పూజ, అభిషేకం, ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల లో రాష్ట్ర మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మహిళా సంక్షేమ శాఖ చైర్మన్, మాజీ మంత్రి శ్రీమతి సునీతా రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు చెప్పారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ముందస్తు ఏర్పాట్లు చేయగా, లోక కళ్యాణార్థమై నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున భాగస్వాములు అవ్వాలని, శ్రీ విద్యాధరి అమ్మ వారి దివ్యమైన అనుగ్రహం, కంచి స్వామి వారి పరిపూర్ణ ఆశీస్సులు పొందాలని ఆలయ వ్యవస్థాపకులు శ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి వివరించారు.

అధునాతన సౌకర్యాలతో ఆటోనగర్ ఇండస్ట్రియల్ పార్క్

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్





నవతెలంగాణ-కొండపాక

అధునాతన సౌకర్యాలతో ఆటోనగర్ ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం తుది దశకు చేరుకుందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా రూ.50 కోట్ల విలువైన 25 ఎకరాల స్థలంలో రూ.15 కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో చేపడుతున్న సిద్దిపేట ఇండస్ట్రియల్ పార్క్‌లో మోడల్ ఆటోనగర్‌లో నిర్మాణం తుది దశకు చేరుకుంది. కావున గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని ఛాంబర్‌లో ఆటో నగర్ యూనియన్ నాయకులతో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పాత ఆటో నగర్‌లో ఉన్న షాప్ ఓనర్లు మాత్రమే అర్హులని తెలిపారు. టీఎస్ఐఐసి సంస్థ వారు పరిశ్రమలకు లీజ్ పద్ధతిలో అందజేస్తారని ట్రేడ్ లైసెన్స్, పోటో కాపీతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. సకల సౌకర్యాలతో అత్యంత అధునాతన పద్ధతిలో తీర్చిదిద్దుతున్నందున ఇట్టి ప్లాట్లకు డెవలప్‌మెంట్ రుసుమును మాత్రమే చెల్లించి యజమానులు పేరిట రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మంత్రి హరీష్ రావు సమక్షంలో చర్చించి అందరికీ న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐఐసి జ్యోతి, రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యులు పాల సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అభివృద్ధి పనులు బేష్

- మహారాష్ట్ర రైతుల బృందం కితాబు









నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులు, అభివృద్ధి బేష్‌గా ఉన్నాయని మహారాష్ట్ర రైతుల బృందం కితాబిచ్చారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం, మర్కుక్‌లో మహారాష్ట్ర కు చెందిన రైతుల బృందం పర్యటించారు. ఈ సందర్భంగా మర్కుక్ పర్యటనకు వచ్చిన మహారాష్ట్ర రైతుల బృందానికి రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, మర్కుక్ వ్యవసాయాదికారి డా.టి.నాగేందర్ రెడ్డిలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మర్కుక్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను, ప్రాజెక్టుల నిర్మాణం గురించి క్లుప్తంగా వివరించారు. మర్కుక్ మండల కేంద్రంలోని రైతు వేదిక, కొండపోచమ్మ సాగర్ పంప్ హౌస్, డ్యాంను పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వటం జరుగుతుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, రైతు భీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టారని రైతులకు ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఎవో నాగేందర్ రెడ్డిలు మహారాష్ట్ర రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రజీనికాంత్, విష్ణు, అశ్విని, నాయకులు తదితరులున్నారు.

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణంతో పంటలు పచ్చని మాగానిగా మారిందని మహారాష్ట్రకి చెందిన రైతుల బృందం, సర్పంచుల బృందం కితాబిచ్చింది. సిద్దిపేట జిల్లా ములుగులో మహారాష్ట్రకు చెందిన రైతుల బృందం, సర్పంచుల బృందం పర్యటించి పలు అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. పర్యటనకు వచ్చిన బృందానికి రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి స్వాగతం పలికి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, ప్రాజెక్టుల నిర్మాణం గురించి క్లుప్తంగా వివరించారు. కానీ మా మహారాష్ట్ర రాష్ట్రంలో త్రాగడానికి నీళ్ల లేక చాలా దూరం వెళ్లి సేకరిస్తున్నామని బాధను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి చాలా అద్భుతమని మహారాష్ట్రల సర్పంచ్ల బృందం రైతుల బృందం తెలిపారు. సర్పంచ్ పరిషత్ ముంబై, ప్రెసిడెంట్ దత్త కద్దే, బాలా సనాబ్, వికాస్ జాదవ్, గణేష్ పాటిల్, సుష్మ దేశ్ మార్కెట్ డైరెక్టర్, అతుల్ చౌదరి, పర్వీన్ కిరాడకర్, కల్యాణి పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

రైతులకు ధాన్యం విక్రయించుకునేందుకు, ఆరబెట్టుకునేందుకు సకల సౌకర్యాలు ఉన్నాయని మహారాష్ట్ర ముంబై సర్పంచ్ పరిషత్ ప్రెసిడెంట్ దత్తత కద్దే అన్నారు. గురువారం గజ్వేల్ మండలంలో వేజ్ నాన్ వెజ్ మార్కెట్, మిషన్ భగీరథ ప్లాంట్, మహతి ఆడిటోరియం, ఎడ్యుకేషన్ అబ్, సమీకృత భవన సముదాయం తదితర వాటిని మహారాష్ట్ర ముంబై రైతు బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బృందానికి నాయకత్వం వహిస్తున్న దత్త మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అనేక సౌకర్యాలు ఏర్పాటు చేశారని అనేక గ్రామాల్లో పరిశీలించినప్పుడు స్పష్టమవుతుందన్నారు. చిరు వ్యాపారుల కోసం గజ్వేల్‌లో రూ.20 కోట్లతో వేజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మించడం గొప్ప విషయమన్నారు. ఇంటింటికి తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ ప్లాంటును ఏర్పాటు చేసి ప్రతిరోజు తాగునీరు అందించడం మంచి నిర్ణయమన్నారు. ప్రజలకు రైతులకు అన్ని సామాజిక వర్గాలకు ఆత్మగౌరవ భవనాలు కూడా నిర్మిస్తున్నారన్నారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ గోడౌన్లు ధాన్యం నిలువల కేంద్రాలు దాన్ని ఆరపెట్టుకునేందుకు ఇంత భారీ ఎత్తున ఏర్పాటు చేయడం రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఏ స్థాయిలో పనిచేస్తుందో అర్థమైందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహారాష్ట్రలో కూడా అభివృద్ధి చేసుకుంటామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని మహారాష్ట్రలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. మహారాష్ట్రలో రైతుల కోసం ఇలాంటి సౌకర్యాలు ఎక్కడ కనిపించడం లేదన్నారు. మహారాష్ట్ర రైతు బృందం సభ్యులు బాలసాబ్, సహాబ్, వికాస్ జాదవ్, గణేష్ పాటిల్, సుష్మ దేశ్, మార్కెట్ డైరెక్టర్ అతుల్ చౌదరి, పర్వీన్ కిరాడోకర్, కళ్యాణి పాటిల్‌లకు, స్థానిక నాయకులు తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు పలు విషయాలను వివరించారు.

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని సింగాయపల్లి గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతాన్ని మహారాష్ట్రకు చెందిన రైతు నాయకులు సందర్శించగా వారికి ఎఫ్ డి సి ఛైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి స్వాగతం పలికారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి, సాగు నీటి వ్యవస్థను గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర రైతులు మాట్లాడుతూ. అతి తక్కువ కాలంలో తెలంగాణ ఇంతగా అభివృద్ధి చెందడం ఇక్కడి పాలనకు నిర్దర్శనమన్నారు. ఈ సందర్భనలో మహారాష్ట్రకు చెందిన రైతు నాయకులు, స్థానిక సర్పంచ్,నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చెరువుల పండుగలు



















నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మర్కుక్ మండల పరిధిలోని 16 గ్రామాలలో సర్పంచుల అధ్వర్యంలో ఊరూరా చెరువుల పండుగలను ఘనంగా నిర్వహించారు. చెరువు పండుగ కార్యక్రమానికి చేబర్తిలో ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, నర్సన్నపేటలో జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, పాములపర్తిలో ఎంపీపీ తాండ పాండు గౌడ్, ఇప్పగూడెంలో వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, కాశిరెడ్డిపల్లిలో మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య, మర్కుక్‌లో బీఆర్ఎస్ మర్కుక్ మండలాద్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, దామరకుంటలో ఎంపీటీసిల ఫోరం మండలాద్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, వర్థరాజ్ పూర్‌లో సర్పంచుల ఫోరం మండలాద్యక్షులు అప్పాల ప్రవీణ్ కుమార్‌లు ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల మహిళలు బతుకమ్మ ఆటపాటలతో, బోనాలతో కనువిందు చేశారు. అనంతరం గ్రామంలో చెరువుల వద్ద గ్రామస్తులంతా కలిసి సంపక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి గోలి నరేందర్, సర్పంచుల మాధవి రాజిరెడ్డి, గాజే నర్సింలు, గాయత్రి బాలనర్సయ్య, అశోక్, ప్రసన్నుధాకర్ రెడ్డి, లక్ష్మీ రాములు గౌడ్, మంజుల శీరాములు, స్వరూప మల్లేశం, తిర్మల్ రెడ్డి, అరుణ నర్సింలు, భాస్కర్, గడ్డం ప్రసాద్, నాగరాజు, బాగ్య బిక్షపతి, అరుణ నర్సింలు, మంజుల నర్సింలు, ఆయా గ్రామాల ఉపసర్పంచ్‌లు బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఆయా శాఖల అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో గురువారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగ వేడుకలు సర్పంచ్ సదాశివ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ శ్రీదేవి రాంచందర్ రావు పాల్గొన్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మను పేర్చి బోనాలతో డప్పు చప్పుళ్లతో చెరువు దగ్గరకు ఊరేగింపుగా వెళ్లి గ్రామస్తులు అందరూ సహపంక్తి భోజనాలు చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సీఏలు శ్వేతా, బాలామణి, అంగన్వాడీ టీచర్ శ్వేతా, ఆశా వర్కర్ రాధా, మహిళలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం చెరువు కట్టలపై సంబరాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చెరువుగట్టు పండుగలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో స్థానిక నాయకుల సహకారంతో మహిళలు పెద్ద ఎత్తున బోనాలు, బతుకమ్మలు చేసి చెరువుగట్టుపై పెట్టి సంబరాలు నిర్వహించుకున్నారు. పండుగ వాతావరణంలో మళ్లీ బతుకమ్మ పండుగ వచ్చిందా అన్నట్లు బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం గ్రామస్తులంతా కలిసి ఆయా చెరువు కట్టలపై భోజనాలు చేసి అనంతరం ఇంటి బాట పట్టారు. మహిళలు చిన్నపిల్లలు ఆనందోత్సవాలతో సంబరాల్లో పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం సాయంత్రం ఊరూరా ఘనంగా చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహించారు. బతుకమ్మలు, చేప వలలతో చెరువుల వద్దకు ఊరేగింపుగా వెళ్ళారు. తెలంగాణ దశాబ్ది ఉత్సావాల్లో భాగంగా నంగునూరు మండలంలోని 24 గ్రామాల్లో గుర్తించిన 24 చెరువు పరివాహక ప్రాంతాల్లో చెరువుల పండుగను నిర్వహించారు. ఆయా గ్రామాలకు కేటాయించిన అధికారులు, ప్రజాప్రతినిధులు సమావేశంలో మాట్లాడారు.

నవతెలంగాణ-కొమురవెల్లి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సీఎం కేసీఆర్ చేసిన కృషి అనిర్వచనీయమనీ ఎంపీపీ తలారి కీర్తన కిషన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం ఊరూర చెరువుల పండుగ సందర్భంగా పలు గ్రామాలలో పర్యటించారు. మర్రి ముచ్చాల సర్పంచ్ బొడిగం పద్మ కృష్ణారెడ్డి, లేని నగర్ సర్పంచ్ సబిత భాస్కర్ తో కలిసి బతుకమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు మహిళలు పాల్గొన్నారు

నవతెలంగాణ-రాయపోల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు ఊరూరా చెరువుల పండగ నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు పల్లె వాతావరణం ఉట్టిపడేలా చెరువుల వద్ద ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గురువారం రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో చెరువుల వద్ద దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో తెలంగాణ సాంప్రదాయానికి పెట్టింది పేరైన బతుకమ్మ బోనాలు, మత్స్యకారుల చేపలు పట్టే వలలు, పోతరాజుల విన్యాసాలు డప్పు చప్పులతో గ్రామం నుండి ఊరేగింపుగా చెరువుల వద్దకు తీసుకెళుతున్నారు. మిషన్ కాకతీయతో చెరువులను పూడికలు తీసి అభివృద్ధి చేశారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్టుల ద్వారా చెరువులను నింపి ఎండాకాలంలో కూడా ముత్తడులు దుంకుతు ఎక్కడ చూసినా పచ్చడి పైరులతో పల్లెలు పరవశించిపోతున్నాయి. చెరువు కట్టల పైనే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామ ప్రజలందరికీ సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. చెరువుల పండుగ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం సర్పంచ్ కండ్లకొయ్య పర్శారాములు ఆధ్వర్యంలో చెరువుల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు తీసి బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమానికి తిమ్మాపూర్ ఎంపీటీసీ రామవరం మాధవి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

సీఎం కేసీఆర్ సుదూర దృష్టితో చేపట్టిన మిషన్ భగీరథ ద్వార రాష్ట్రంలోని చెరువులను పునరుద్దించారని , పునరుద్దరించిన చెరువులే నేడు గ్రామంలోని సబ్బండ వర్గాల ప్రజలకు జీవనదారమైనవని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనందం వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో మండల కేంద్రంతో పాటు బేగంపేట, వడ్లూర్ గ్రామాల్లో నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యేల రసమయి హజరయ్యారు. అనంతరం మండల కేంద్రంలో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. మండలంలోని గ్రామాల్లో చెరువుల పండుగను ప్రజాప్రతినిధుల ఘనంగా నిర్వహించారు. అయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.